ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

మంగళవారం 28-04-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 316 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

# 'వెధవలకు అందరూ వెధవల్లాగే కనిపిస్తారు'

## సీఎం రేవంత్ రెడ్డి ఫైర్




న్యూస్ డెస్క్, 27 ఏప్రిల్ (ఇది కద నిజం): జమిలీ ఎన్నికలు, మహిళా రిజర్వేషన్లు, దేశ రాజకీయ పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి బీజేపీపై విరుచుకుపడ్డారు. సోమవారం జరిగిన మీడియా చిట్ చాట్‌లో ఆయన కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా తప్పుబట్టారు. మహిళా రిజర్వేషన్ల అమలుపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. "మహిళా రిజర్వేషన్లను సులభంగా అమలు చేయవచ్చు. కానీ బీజేపీ తలుపులు మూసుకుని నిర్ణయాలు తీసుకుని, ఆ తర్వాత మద్దతు అడగడం ఏంటి?" అని ప్రశ్నించారు. 2/3 వంతు మెజారిటీ లేదని తెలిసి కూడా బిల్లు పెట్టడం కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని, బీజేపీ తన శిఖండి రాజకీయాలను మానుకోవాలని మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ల అంశంపై జరగబోయే 5 రాష్ట్రాల ఎన్నికలను రిఫరెండంగా తీసుకోవాలని ఆయన సవాల్ విసిరారు.

# ప్రజలే నా కుటుంబం

## మే 4న విజయం మనదే అంటూ ప్రధాని మోదీ భావోద్వేగం




న్యూస్ డెస్క్, 27 ఏప్రిల్ (ఇది కద నిజం): పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం వాడివేడిగా కొనసాగుతోంది. సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగియడంతో ప్రధాని మోడీ, అమిత్ షా, సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా ఇతర కీలక నేతలు ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో బరాక్‌పూర్‌లో జరిగిన తన చివరి బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొని అత్యంత భావోద్వేగంగా ప్రసంగించారు. సుమారు మూడు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నానని, బీజేపీ కార్యకర్తగా పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహించానని ఆయన గుర్తు చేసుకున్నారు.

ప్రజలే నా కుటుంబం

"నేను ఇల్లు వదిలి వచ్చినప్పటి నుండి, మీ అందరి మధ్యే నాకు అసలైన ఆనందం, ప్రశాంతత లభించాయి. మీరే నా కుటుంబం" అంటూ ప్రధాని బెంగాల్ ప్రజలపై తనకున్న ప్రేమాభిమానాలను చాటుకున్నారు. ఉదయాన్నే వేలాది మంది ప్రజలు హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు రోడ్డుకు ఇరువైపులా నిలబడి తనకు ఆశీస్సులు అందించడం చూస్తుంటే మాటలు రావడం లేదని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

# 25 ఏళ్ల గులాబీ పార్టీ ప్రస్థానం




- తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర
- రాష్ట్ర సాధనతో చరిత్ర
- సంక్షేమ పథకాల ముద్ర
- బీఆర్ఎస్‌గా మార్పు ప్రభావం
- ఎన్నికల్లో ఎదురుదెబ్బలు
- కవిత పార్టీతో కొత్త సవాల్
- వచ్చే 25 నెలలు కీలకం

న్యూస్ డెస్క్, 27 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలుగు రాజకీయాల్లో ఆ మాటకొస్తే భారతదేశ రాజకీయాల్లో కేసీఆర్‌కు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఆయన ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ (గతంలో తెలంగాణ రాష్ట్ర సమితి – టీఆర్ఎస్) 25 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ పాతికేళ్ల ప్రస్థానంలో గులాబీ పార్టీ ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొంది, మరెన్నో ఉన్నత శిఖరాలను సైతం అధిరోహించింది. 25 ఏళ్ల కేసీఆర్ పార్టీ సాధించిన విజయాలను గుర్తు తెచ్చుకుంటూనే.. ఆ పార్టీ ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులను కూడా ఓసారి సమీక్షించే ప్రయత్నం చేద్దాం..

రాష్ట్ర సాధన.. అతిపెద్ద విజయం..

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే లక్ష్యంగా 2001, ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి పేరిట కేసీఆర్ ఓ నూతన రాజకీయ పార్టీని ఏర్పాటు చేశారు. ఆరంభంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నప్పటికీ టీఆర్ఎస్ వెనక్కి తగ్గలేదు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆ పార్టీ కీలక పాత్ర పోషించింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ.. ప్రజల్లో ఉద్యమ జ్వాలను రగిల్చింది. కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగా దిగొచ్చిన కేంద్రం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించింది. చివరకు 2014లో ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటైంది. ఇది టీఆర్ఎస్ సాధించిన అతిపెద్ద విజయం.

పదేళ్ల పాలనలో తెలంగాణపై తనదైన ముద్ర..

ఉద్యమ సారథి కేసీఆర్ తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి అయ్యారు. ఉద్యమ పార్టీగా ప్రస్థానం మొదలుపెట్టిన టీఆర్ఎస్.. పక్కా రాజకీయ పార్టీగా మారింది. తెలంగాణ అవసరాలు గుర్తెరిగిన కేసీఆర్.. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బంధు, కళ్యాణ లక్ష్మీ లాంటి వినూత్న కార్యక్రమాలు, పథకాలతో ప్రజలకు మరింత చేరువయ్యారు. హైదరాబాద్ నగరం కూడా ఈ పదేళ్లలో వేగంగా అభివృద్ధి చెందింది. ఐటీ, ఫార్మా రంగాలు వేగంగా విస్తరించాయి. కసీఆర్ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లోనూ భూముల విలువ పెరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ రూపురేఖలు మార్చే ప్రయత్నం చేశారు. దాదాపు పదేళ్ల పాలనలో తెలంగాణపై తనదైన మార్క్‌ను చూపారు.

మిగతాది 2 లో..

# ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరామ్ ప్రమాణ స్వీకారం




న్యూస్ డెస్క్, 27 ఏప్రిల్ (ఇది కద నిజం): ఎమ్మెల్సీలుగా మంత్రి అజారుద్దీన్, ప్రొ.కోదండరామ్ ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం వారి చేత శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. కాగా గత కొంత కాలంగా తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీ తీవ్ర ఉత్కంఠ రేపిన సంగతి తెలిసిందే. ఈ కోటాలో రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ప్రొఫెసర్ కోదండరామ్‌ల నియామకానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదించినా ఈ ఫైల్ గవర్నర్ వద్ద ఇన్నాళ్లు పెండింగ్‌లో ఉంది. దీంతో అసెంబ్లీలో ప్రాతినిథ్యం లేకుండానే మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న అజారుద్దీన్ మంత్రి పదవిపై నీలి నీడలు కమ్ముకున్నాయి.

# బీజేపీలో ఆప్ విలీనానికి రాజ్యసభ ఆమోదం




న్యూస్ డెస్క్, 27 ఏప్రిల్ (ఇది కద నిజం): దేశ రాజకీయాల్లో మరో సంచలనం చోటు చేసుకుంది. రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీకి కోలుకోలేని భారీ దెబ్బ తగిలింది. పార్టీకి చెందిన ఏడుగురు కీలక ఎంపీలు అనూహ్యంగా కమలం గూటికి చేరారు. ఈ ఆకస్మిక రాజకీయ పరిణామంతో ఎగువ సభలో అధికార బీజేపీ బలం అమాంతం పెరిగిపోగా, జాతీయ రాజకీయాల్లో కలకలం మొదలయ్యింది. రాజ్యసభ సచివాలయం అధికారిక లెక్కల ప్రకారం, ఏడుగురు ఆప్ సభ్యుల రాకతో సభలో బీజేపీ సభ్యుల సంఖ్య 113కు చేరింది. ఐదుగురు నామినేటెడ్ సభ్యులతో కలుపుకుంటే ఎన్‌డీఏ కూటమి బలం 148కి పెరిగి, 245 స్థానాలున్న సభలో మూడింట రెండొంతుల మెజారిటీకి అత్యంత చేరువయింది.

'ఆమ్ ఆద్మీ'కి చెందిన రాఘవ్ చద్దా, సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్, హర్భజన్ సింగ్, స్వాతి మలీవాల్, రాజిందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నీ తదితరులు అధికారికంగా బీజేపీలో చేరికకు రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదం తెలిపారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ పరిణామాన్ని స్వాగతిస్తూ, వారిని ఎన్‌డీఏలోకి ఆహ్వానించారు.

# తెలంగాణలో చమురు నిల్వలు ఫుల్

## పెట్రోల్, డీజిల్ కొరతపై సర్కార్ కీలక ప్రకటన




న్యూస్ డెస్క్, 27 ఏప్రిల్ (ఇది కద నిజం): రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందని సోషల్ మీడియా లో వార్తలు విపరీతంగా వైరల్ అవుతున్న వేళ పుకార్లకు తెలంగాణ ప్రభుత్వం తెరదించింది. తెలంగాణ వ్యాప్తంగా చమురు, ఎల్పీజీ గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని పౌర సరఫరాల శాఖ స్పష్టం చేసింది.

# మా లక్ష్యం అదే

## విద్యుత్ కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు




న్యూస్ డెస్క్, 27 ఏప్రిల్ (ఇది కద నిజం): రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు ఖర్చులను తగ్గించి, వినియోగదారులపై భారం తగ్గించడమే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. విద్యుత్ శాఖ పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ యూనిట్ విద్యుత్ కొనుగోలు ధరను 4.60 రూపాయలకు తగ్గించేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సంప్రదాయ ఇంధన వనరుల కంటే పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని భారీగా పెంచడం ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలు పొందవచ్చని చంద్రబాబు స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ప్రత్యేక ఎనర్జీ యూనివర్శిటీ

ఇంధన రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులపై పరిశోధనలు చేసేందుకు రాష్ట్రంలో ఒక ప్రత్యేక ఎనర్జీ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని చంద్రబాబు సూచించారు.

# ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరామ్ ప్రమాణ స్వీకారం



న్యూస్ డెస్క్, 27 ఏప్రిల్ (ఇది కద నిజం): ఎమ్మెల్సీలుగా మంత్రి అజారుద్దీన్, ప్రొ.కోదండరామ్ ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం వారి చేత శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. కాగా గత కొంత కాలంగా తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీ తీవ్ర ఉత్కంఠ రేపిన సంగతి తెలిసిందే. ఈ కోటాలో రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ప్రొఫెసర్ కోదండరామ్‌ల నియామకానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదించినా ఈ ఫైల్ గవర్నర్ వద్ద ఇన్నాళ్లు పెండింగ్‌లో ఉంది. దీంతో అసెంబ్లీలో ప్రాతినిధ్యం లేకుండానే మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న అజారుద్దీన్ మంత్రి పదవిపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఈ నెలాఖరుతో ఆయన అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించకపోతే తన మంత్రి పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి పరిస్థితుల్లో గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యులుగా కోదండరామ్, అజారుద్దీన్ పేర్లను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా నామినేట్ చేశారు. ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీ చేయడంతో సోమవారం ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేశారు.

# ప్రజలే నా కుటుంబం మే 4న విజయం మనదే అంటూ ప్రధాని మోదీ భావోద్వేగం



న్యూస్ డెస్క్, 27 ఏప్రిల్ (ఇది కద నిజం): పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం వాడివేడిగా కొనసాగుతోంది. సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగియడంతో ప్రధాని మోడీ, అమిత్ షా, సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా ఇతర కీలక నేతలు ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో బరాక్‌పూర్‌లో జరిగిన తన చివరి బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొని అత్యంత భావోద్వేగంగా ప్రసంగించారు. సుమారు మూడు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నానని, బీజేపీ కార్యకర్తగా పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహించానని ఆయన గుర్తు చేసుకున్నారు.

ప్రజలే నా కుటుంబం

"నేను ఇల్లు వదిలి వచ్చినప్పటి నుండి, మీ అందరి మధ్యే నాకు అసలైన ఆనందం, ప్రశాంతత లభించాయి. మీరే నా కుటుంబం" అంటూ ప్రధాని బెంగాల్ ప్రజలపై తనకున్న ప్రేమాభిమానాలను చాటుకున్నారు. ఉదయాన్నే వేలాది మంది ప్రజలు హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు రోడ్డుకు ఇరువైపులా నిలబడి తనకు ఆశీస్సులు అందించడం చూస్తుంటే మాటలు రావడం లేదని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

మే 4న బీజేపీ సీఎం ప్రమాణ స్వీకారానికి వస్తా

ఈ సారి బెంగాల్‌లో మార్పు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తూ ప్రధాని సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఈ ఎన్నికల్లో ఇదే నా చివరి సభ. మే 4వ తేదీన వెలువడే ఫలితాల తర్వాత, బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నేను ఖచ్చితంగా హాజరవుతాననే నమ్మకంతో ఇక్కడి నుండి తిరిగి వెళ్తున్నాను. ఈ విశ్వాసం నాలో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది" అని మోడీ పేర్కొన్నారు. అలాగే బిజెపి కార్యకర్తగా ఎన్నికల బాధ్యతలను స్వీకరించడం తన విధిలో భాగమని, బెంగాల్ ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో కొత్త శకం ప్రారంభం కాబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీజేపీలో ఆప్ విలీనానికి రాజ్యసభ ఆమోదం



న్యూస్ డెస్క్, 27 ఏప్రిల్ (ఇది కద నిజం): దేశ రాజకీయాల్లో మరో సంచలనం చోటు చేసుకుంది. రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీకి కోలుకోలేని భారీ దెబ్బ తగిలింది. పార్టీకి చెందిన ఏడుగురు కీలక ఎంపీలు అనూహ్యంగా కమలం గూటికి చేరారు. ఈ ఆకస్మిక రాజకీయ పరిణామంతో ఎగువ సభలో అధికార బీజేపీ బలం అమాంతం పెరిగిపోగా, జాతీయ రాజకీయాల్లో కలకలం మొదలయ్యింది. రాజ్యసభ సచివాలయం అధికారిక లెక్కల ప్రకారం, ఏడుగురు ఆప్ సభ్యుల రాకతో సభలో బీజేపీ సభ్యుల సంఖ్య 113కు చేరింది. ఐదుగురు నామినేటెడ్ సభ్యులతో కలుపుకుంటే  ఎన్‌డీఏ కూటమి బలం 148కి పెరిగి, 245 స్థానాలున్న సభలో మూడింట రెండొంతుల మెజారిటీకి అత్యంత చేరువయింది.

'ఆమ్ ఆద్మీ'కి చెందిన రాఘవ్ చద్దా, సందీప్ పాఠక్, అశోక్ మిట్టల్, హర్భజన్ సింగ్, స్వాతి మలీవాల్, రాజిందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సాహ్నీ తదితరులు అధికారికంగా బీజేపీలో చేరికకు రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదం తెలిపారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ పరిణామాన్ని స్వాగతిస్తూ, వారిని ఎన్‌డీఏలోకి ఆహ్వానించారు.

'ఆప్' ఉనికి ప్రశ్నార్థకం

ఈ ఆకస్మిక పరిణామంతో రాజ్యసభలో ఆప్ బలం కేవలం మూడు స్థానాలకు పడిపోయింది. ప్రస్తుతం సంజయ్ సింగ్, బల్బీర్ సింగ్ సీచేవాల్, ఎన్డీ గుప్తా మాత్రమే ఆ పార్టీ తరపున మిగిలారు. పార్టీ మారిన ఏడుగురు సభ్యులలో ఆరుగురు పంజాబ్ రాష్ట్రానికి చెందినవారే. వచ్చే ఏడాది అక్కడ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ఈ పరిణామం ఆప్ భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. ఆప్ పార్టీలోని మూడింట రెండొంతుల రాజ్యసభ సభ్యులు బీజేపీలో విలీనం అవుతున్నట్లు స్వయంగా రాఘవ్ చద్దా ప్రకటించడం రాజకీయ వర్గాలను విస్మయానికి గురిచేసింది.

చట్టపరమైన చిక్కులు

ఈ ఫిరాయింపుల పర్వంపై ఆప్ సీనియర్ నేత సంజయ్ సింగ్ తీవ్రంగా మండిపడ్డారు. ఇది పూర్తిగా చట్టవ్యతిరేకమని, ఫిరాయింపుల నిరోధక చట్టం (రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్) ప్రకారం వీరందరిపై అనర్హత వేటు వేయాలని ఆయన రాజ్యసభ ఛైర్మన్‌కు పిటిషన్ సమర్పించారు. రాజ్యాంగ నిపుణులు, సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సలహా మేరకు ఈ ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. 'ఒరిజినల్' పార్టీలోని మూడింట రెండొంతుల మంది విలీనం కావాలన్న నిబంధనను ఉల్లంఘించారని ఆయన ఆరోపించారు. అయితే ఛైర్మన్ కార్యాలయం దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ రాజకీయ క్రీడ ముందు ముందు ఎలాంటి మలుపులు తిరుగుతుందోనన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

# 25 ఏళ్ల గులాబీ పార్టీ ప్రస్థానం..తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర




న్యూస్ డెస్క్, 27 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలుగు రాజకీయాల్లో ఆ మాటకొస్తే భారతదేశ రాజకీయాల్లో కేసీఆర్‌కు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఆయన ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ (గతంలో తెలంగాణ రాష్ట్ర సమితి – టీఆర్ఎస్) 25 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ పాతికేళ్ల ప్రస్థానంలో గులాబీ పార్టీ ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొంది, మరెన్నో ఉన్నత శిఖరాలను సైతం అధిరోహించింది. 25 ఏళ్ల కేసీఆర్ పార్టీ సాధించిన విజయాలను గుర్తు తెచ్చుకుంటూనే.. ఆ పార్టీ ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులను కూడా ఓసారి సమీక్షించే ప్రయత్నం చేద్దాం..

రాష్ట్ర సాధన.. అతిపెద్ద విజయం..

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే లక్ష్యంగా 2001, ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి పేరిట కేసీఆర్ ఓ నూతన రాజకీయ పార్టీని ఏర్పాటు చేశారు. ఆరంభంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నప్పటికీ టీఆర్ఎస్ వెనక్కి తగ్గలేదు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆ పార్టీ కీలక పాత్ర పోషించింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ.. ప్రజల్లో ఉద్యమ జ్వాలను రగిల్చింది. కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగా దిగొచ్చిన కేంద్రం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించింది. చివరకు 2014లో ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటైంది. ఇది టీఆర్ఎస్ సాధించిన అతిపెద్ద విజయం.

పదేళ్ల పాలనలో తెలంగాణపై తనదైన ముద్ర..

ఉద్యమ సారథి కేసీఆర్ తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి అయ్యారు. ఉద్యమ పార్టీగా ప్రస్థానం మొదలుపెట్టిన టీఆర్ఎస్.. ఫక్తు రాజకీయ పార్టీగా మారింది. తెలంగాణ అవసరాలు గుర్తెరిగిన కేసీఆర్.. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బంధు, కళ్యాణ లక్ష్మీ లాంటి వినూత్న కార్యక్రమాలు, పథకాలతో ప్రజలకు మరింత చేరువయ్యారు. హైదరాబాద్ నగరం కూడా ఈ పదేళ్లలో వేగంగా అభివృద్ధి చెందింది. ఐటీ, ఫార్మా రంగాలు వేగంగా విస్తరించాయి. కేసీఆర్ పాలనలో గ్రామీణ ప్రాంతాల్లోనూ భూముల విలువ పెరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ రూపురేఖలు మార్చే ప్రయత్నం చేశారు. దాదాపు పదేళ్ల పాలనలో తెలంగాణపై తనదైన మార్క్‌ను చూపారు.

బీఆర్ఎస్‌గా మారడంతో గట్టిదెబ్బ..

తెలంగాణలో సాధించిన విజయాలతో పార్టీని దేశమంతటా విస్తరించాలని కేసీఆర్ ఆలోచన చేశారు. దీంతో టీఆర్ఎస్‌ను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చారు. అయితే 2023 ఎన్నికల్లో కేసీఆర్ పార్టీ ఓటమి పాలైంది. అయినా సరే చెప్పుకోదగ్గ సీట్లు సాధించింది. ఓటమి తర్వాత కేసీఆర్ ప్రజల ముందుకు రావడానికి ఇష్టపడలేదు. ఆ తర్వాత 2024 లోక్ సభ ఎన్నికల్లో గులాబీ పార్టీ అనూహ్యంగా ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఒకప్పుడు సారు.. కారు.. పదహారు అని నినదించిన గులాబీ శ్రేణులు ఈ ఫలితం దెబ్బకు డీలా పడ్డాయి. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు ఆశించిన ఫలితాలు రాలేదు.

ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, లిక్కర్ స్కామ్, గొర్రెల పంపిణీలో అవకతవకలు మొదలైన వాటిని అధికార కాంగ్రెస్ హైలెట్ చేసింది. వీటి వల్ల బీఆర్ఎస్ ప్రతిష్ట దెబ్బతింది. గులాబీ పార్టీలోని కీలక నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర పార్టీల్లోకి వెళ్లారు.

కవిత పార్టీతో ఇబ్బందేనా..?

ఇవన్నీ ఒక ఎత్తు అయితే.. లిక్కర్ స్కామ్ ఆరోపణలతో అరెస్టయ్యి, జైలుకు వెళ్లిన కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ కీలక నేతల్లో ఒకరైన కవిత పార్టీని వీడి సొంతంగా పార్టీని ఏర్పాటు చేయడం మరో ఎత్తు. తెలంగాణ రాష్ట్ర సేన పేరిట పార్టీ పెడుతున్నట్లు ప్రకటించిన ఆమె.. స్వయంగా తన తండ్రిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణ అస్థిత్వాన్ని బీఆర్ఎస్ వదులుకుంటే.. దాన్ని కవిత అందిపుచ్చుకునే ప్రయత్నంలో ఉన్నారు. మొదట్లో హరీశ్ రావు, సంతోష్ రావులను టార్గెట్ చేసిన కవిత.. ఆ తర్వాత తన అన్న కేటీఆర్, తండ్రి కేసీఆర్‌పైనా విమర్శలు గుప్పిస్తున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు ఆమెకు కౌంటర్ ఇస్తున్నప్పటికీ.. సామాన్య ప్రజలను కవిత పార్టీ ఎలా ప్రభావితం చేస్తుంది? ఎంత మేర ప్రభావితం చేస్తుందనేది కీలకంగా మారింది.

కేసీఆర్ ఇప్పుడిప్పుడే మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్‌గా మారుతున్న తరుణంలో.. కవిత రూపంలో తన ఇంట్లో నుంచే ఆయనకు సవాల్ ఎదురవుతోంది. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్.. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తే సరిపోయేది. కానీ ప్రస్తుత రాజకీయ పరిణామాలను చూస్తుంటే.. ఇదేమీ అనుకున్నంత ఈజీ వ్యవహారం కాదనిపిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లకు కవిత పార్టీ తోడైతే.. వచ్చే ఎన్నికల్లో కొన్ని నియోజకవర్గాల్లోనైనా చతుర్ముఖ పోరు తప్పకపోవచ్చు. ఇది బీఆర్ఎస్‌కు ఇబ్బందికరం.

కేసీఆర్ మారిపోయారు.. ఆయన మన మనిషి కాదు మర మనిషి: కవిత

వచ్చే 25 నెలలు కీలకం..

25 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో వైఫల్యాలు, ఎన్నో విజయాలను అందుకున్న బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు కూతురి రూపంలో సరికొత్త సవాల్‌ను ఎదుర్కొంటోంది. 25 ఏళ్లలో ఎన్నో ఒత్తిళ్లను తట్టుకొని నిలబడిన కేసీఆర్ పార్టీ వచ్చే 25 నెలలపాటు ఒత్తిళ్లను ఎలా ఎదుర్కొంటుంది, ఎలాంటి పనితీరు కనబరుస్తుందనే దానిపైనే ఆ పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంది. రాజకీయంగా ఎంతో అనుభవం, వ్యూహాత్మకంగా వ్యవహరించే నేర్పు ఉన్న కేసీఆర్ ఇప్పటి దాకా బయటి వ్యక్తుల ఎత్తులను తిప్పికొట్టారు. ఇప్పుడు తన గారాలపట్టిని ఎలా ఎదుర్కొంటారనేది ఆసక్తికరంగా మారింది.

అలాగనీ బీఆర్ఎస్ ముందు అన్నీ ఇబ్బందులే ఉన్నాయని చెప్పలేం. ఇప్పటికీ కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాల పట్ల గ్రామీణ ప్రాంత ప్రజల్లో సానుకూలతే ఉంది. హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి పనులు, రియల్ ఎస్టేట్ వృద్ధి వల్ల గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గులాబీ పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చాయి. గ్రామీణ ప్రాంతాల్లో కేసీఆర్ పట్ల వ్యతిరేకత అంతగా లేకపోయినప్పటికీ.. ఆయన ప్రజలకు సరిగా అందుబాటులో ఉండకపోవడం.. స్థానిక నేతలు, ఎమ్మెల్యేల పనితీరు పట్ల ప్రజలు విసిగిపోవడం వల్ల బీఆర్ఎస్ ఓటమిపాలైంది. గతంలో చేసిన తప్పిదాలను సరిచేసుకొని.. సరికొత్త వ్యూహాలతో ముందుకెళ్తే తెలంగాణలో కారు మళ్లీ జోరు అందుకునే అవకాశాలు ఉన్నాయి.

# మా లక్ష్యం అదే.. విద్యుత్ కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



న్యూస్ డెస్క్, 27 ఏప్రిల్ (ఇది కద నిజం): రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు ఖర్చులను తగ్గించి, వినియోగదారులపై భారం తగ్గించడమే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. విద్యుత్ శాఖ పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ యూనిట్ విద్యుత్ కొనుగోలు ధరను 4.60 రూపాయలకు తగ్గించేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సంప్రదాయ ఇంధన వనరుల కంటే పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని భారీగా పెంచడం ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలు పొందవచ్చని చంద్రబాబు స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ప్రత్యేక ఎనర్జీ యూనివర్శిటీ

ఇంధన రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులపై పరిశోధనలు చేసేందుకు రాష్ట్రంలో ఒక ప్రత్యేక ఎనర్జీ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని చంద్రబాబు సూచించారు. భవిష్యత్తు అంతా విద్యుత్ వాహనాలదేనని, వీటి వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. పర్యావరణ హితమైన రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

కేంద్ర పథకాల అమలులో ఏపీ ముందంజ

కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం సూర్య ఘర్, కుసుమ్ అమలులో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత కాలంలోగా చేరుకునేలా కార్యాచరణ ఉండాలని, క్షేత్రస్థాయిలో ఈ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విద్యుత్ శాఖలో జవాబుదారీతనం పెంచడం ద్వారా మెరుగైన సేవలు అందించాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# అంబర్‌పేట్‌లో భారీ అగ్ని ప్రమాదం



న్యూస్ డెస్క్, 27 ఏప్రిల్ (ఇది కద నిజం): నగరంలోని అంబర్‌పేట్ పరిధిలో సోమవారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. అంబర్‌పేట్ చే నెంబర్ కూడలి వద్ద ఉన్న మహీంద్రా షోరూమ్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. షోరూమ్ నుండి మంటలు భారీగా ఎగిసిపడటంతో పాటు దట్టమైన పొగ కమ్మేసింది. ప్రమాద తీవ్రతను గమనించిన షోరూమ్ సిబ్బంది, సమీపంలోని నివాసితులు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. ప్రమాదం జరిగిన సమయంలో షోరూమ్‌లో కార్లతో పాటు ఇతర విడిభాగాలు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించినట్లు తెలుస్తోంది.

రంగంలోకి అగ్నిమాపక సిబ్బంది..

ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మంటలు పక్కనే ఉన్న ఇతర భవనాలకు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ అగ్ని ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో జరిగిన ఆస్తి నష్టం మరియు ఎవరికైనా గాయాలయ్యాయా అనే వివరాలు తెలియాల్సి ఉంది. పూర్తి వివరాల కోసం పోలీసులు మరియు ఫైర్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణలో చమురు నిల్వలు ఫుల్ పెట్రోల్, డీజిల్ కొరతపై సర్కార్ కీలక ప్రకటన




న్యూస్ డెస్క్, 27 ఏప్రిల్ (ఇది కద నిజం): రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందని సోషల్ మీడియా లో వార్తలు విపరీతంగా వైరల్ అవుతున్న వేళ పుకార్లకు తెలంగాణ ప్రభుత్వం తెరదించింది. తెలంగాణ వ్యాప్తంగా చమురు, ఎల్పీజీ గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని పౌర సరఫరాల శాఖ స్పష్టం చేసింది. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ తాజా గణాంకాల ప్రకారం.. రాష్ట్రంలో ప్రతిరోజూ సుమారు 24,000 కిలోలీటర్ల చమురు సరఫరా జరుగుతోంది. ఇందులో పెట్రోల్ 9,574 కిలోలీటర్లు, డీజిల్ 14,457 కిలోలీటర్లుగా ఉన్నాయని అధికారులు తెలిపారు. అదేవిధంగా ఎల్పీజీ సిలిండర్లు రోజుకు 2.22 లక్షలకు పైగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ నిరంతరాయంగా సాగుతోందని స్పష్టం చేశారు.

పుకార్లను నమ్మకండి..

రాష్ట్రంలో ఇంధన కొరత ఉందని వస్తున్న వదంతుల వల్ల చాలా మంది వినియోగదారులు పెట్రోల్ బంకుల వద్ద క్యూ కడుతున్నారు. దీంతో కృత్రిమ కొరత ఏర్పడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ఆయిల్ రిఫైనరీల నుంచి డిపోలకు చైన్ సప్లయ్ అత్యంత సజావుగా ఉందని ప్రభుత్వం హామీ ఇచ్చింది. వినియోగదారులకు ఏవైనా అనుమానాలు ఉన్నా, లేదా ఎక్కడైనా కృత్రిమ కొరత సృష్టించినా.. అధిక ధరలకు విక్రయించినా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 19672కు ఫిర్యాదు చేయవచ్చని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు. అదేవిధంగా అక్రమంగా పెట్రోల్, డీజిల్‌ను నిల్వ చేసే వారు లేదా బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. బంకుల వద్ద రద్దీ తగ్గించేందుకు సహకరించాలని, నిల్వల గురించి అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని విజ్ఞప్తి చేసింది.

# 'వెధవలకు అందరూ వెధవల్లాగే కనిపిస్తారు' : సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

న్యూస్ డెస్క్, 27 ఏప్రిల్ (ఇది కద నిజం): జమిలీ ఎన్నికలు, మహిళా రిజర్వేషన్లు, దేశ రాజకీయ పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి బీజేపీపై విరుచుకుపడ్డారు. సోమవారం జరిగిన మీడియా చిట్ చాట్‌లో ఆయన కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా తప్పుబట్టారు. మహిళా రిజర్వేషన్ల అమలుపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. "మహిళా రిజర్వేషన్లను సులభంగా అమలు చేయవచ్చు. కానీ బీజేపీ తలుపులు మూసుకుని నిర్ణయాలు తీసుకుని, ఆ తర్వాత మద్దతు అడగడం ఏంటి?" అని ప్రశ్నించారు. 2/3 వంతు మెజారిటీ లేదని తెలిసి కూడా బిల్లు పెట్టడం కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని, బీజేపీ తన శిఖండి రాజకీయాలను మానుకోవాలని మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ల అంశంపై జరగబోయే 5 రాష్ట్రాల ఎన్నికలను రిఫరెండంగా తీసుకోవాలని ఆయన సవాల్ విసిరారు. అయోధ్య అంశాన్ని ప్రస్తావిస్తూ సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "రాముడు కూడా బీజేపీని ఓడించాడు. అయోధ్యలో బీజేపీ ఓడిపోయి సమాజ్ వాదీ పార్టీ గెలవడమే దీనికి నిదర్శనం" అని ఎద్దేవా చేశారు. బాగా పనిచేసే రాష్ట్రాలను శిక్షించే అధికారం కేంద్రానికి లేదని, నియోజకవర్గాల పునర్విభజన కేవలం జనాభా ప్రాతిపదికనే కాకుండా 50 శాతం మెరిట్ ప్రాతిపదికన కూడా జరగాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ దేవుడి మీద ఒట్టు వేయాలి..

బీఆర్ఎస్ వైఖరిపై స్పందిస్తూ, ఎమ్మెల్సీ కవిత అడుగుతున్న ప్రశ్నలకు ముందు కేసీఆర్ సమాధానం చెప్పాలని రేవంత్ రెడ్డి అన్నారు. "బీజేపీతో కలవనని కేసీఆర్ తాను నమ్మే దేవుడి మీద ఒట్టు వేసి చెప్పగలరా?" అని సవాల్ విసిరారు. మల్లు రవి, కడియం కావ్య, చామల కిరణ్ వంటి కాంగ్రెస్ ఎంపీల పనితీరుపై విమర్శలు చేసే బీఆర్ఎస్ నేతలపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "మా ఎంపీల గొంతు బీఆర్ఎస్ వెధవలకు వినిపించడం లేదా? వెధవలకు అందరూ వెధవల్లాగే కనిపిస్తారు" అంటూ ఘాటుగా స్పందించారు. మొత్తంగా, రాజ్యాంగ సవరణలు, ఎన్నికల నిర్వహణ విషయంలో రాష్ట్రాల హక్కులను కాలరాసేలా బీజేపీ వ్యవహరిస్తోందని, దీనిని కాంగ్రెస్ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం శారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం



# పోగొట్టుకున్న ఇంటి పత్రాల కోసం అన్వేషణ

## ఆచూకీ తెలిపిన వారికి నగదు బహుమతి



ఇది కద నిజం, అత్తాపూర్: కిషన్‌బాగ్‌లోని ఎస్.పి. నగర్ (డోర్ నం: 19-5-479/12/1/A) నివాసం నుండి అత్తాపూర్ లోని హుడా కాలనీకి ఇంటి సామాన్లను మారుస్తున్న క్రమంలో ఒక కుటుంబం తమ ఇంటికి సంబంధించిన అత్యంత విలువైన పత్రాలను పోగొట్టుకుంది. కిషన్‌బాగ్ నుంచి అత్తాపూర్ వెళ్లే మార్గంలో ప్రయాణిస్తున్న సమయంలో ఈ పత్రాలు ఎక్కడో జారిపోయినట్లు బాధితులు తెలిపారు. ఆ మార్గంలో ప్రయాణించే వారు గానీ, లేదా ఇతర వ్యక్తులు ఎవరైనా ఈ పత్రాలను కనుగొంటే, మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి 8978790215 అనే ఫోన్ నంబర్‌కు సమాచారం అందించవలసిందిగా వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆ పత్రాలను సురక్షితంగా అందజేసిన వారికి తగిన నగదు బహుమానం కూడా ఇవ్వబడుతుందని బాధితులు ప్రకటించారు.

# వైభవంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

## గల్లిగల్లిలో ఎగిరిన గులాబీ జెండా



ఇది కద నిజం, హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి 26వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 121, 122, 123 డివిజన్లలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నాయి. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజు, సీనియర్ నాయకులు గంధంగూడ నారా నాగరాజు ఆధ్వర్యంలో ఇందిరా నగర్ కాలనీలో గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ 'జై కేసీఆర్', 'జై తెలంగాణ' నినాదాలతో హోరెత్తించారు. అనంతరం బైరాగిగూడ, కిస్మత్‌పూర్, హైదర్షకోట్, పార్మెష్ హోటల్ చౌరస్తాల్లో నిర్వహించిన జెండా వందన కార్యక్రమాలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరా నగర్ కాలనీలో ఎలాంటి ప్రజా సమస్యలు ఉన్నా కార్తీక్ రెడ్డి, రావులకోళ్ల నాగరాజుల సహకారంతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పిట్లంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఇది కద నిజం,పిట్లం, ఏప్రిల్ 27:కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షులు వాసరీ రమేష్ ఆవిష్కరించి వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నర్సాగౌడ్, ఆకుల లక్ష్మణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు, కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలతో పిట్లం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

# శంకర్‌పల్లిలో విషాదం.. క్రేన్ కూలి ముగ్గురు మృతి



హైదరాబాద్ నగర శివార్లలోని శంకర్ పల్లి పరిధిలో ఉన్న ఎన్‌సీసీ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో సోమవారం సాయంత్రం ఒక విషాదకర సంఘటన చోటుచేసుకుంది. నిర్మాణ రంగ పనుల్లో భాగంగా వినియోగిస్తున్న ఒక భారీ క్రేన్ ఒక్కసారిగా కుప్పకూలి కార్మికులపై పడటంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘోర ఘటనలో ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, సుమారు పది మందికి పైగా కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. నగరంలో ఒక్కసారిగా మారిన వాతావరణం, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. గాలివాన తీవ్రతకు నిర్మాణ స్థలంలో ఉన్న క్రేన్ తన పట్టు కోల్పోయి పక్కకు ఒరిగిపోయింది. ఆ సమయంలో అక్కడ పనిలో నిమగ్నమై ఉన్న కార్మికులు క్రేన్ కింద చిక్కుకుపోయారు. వర్షం కారణంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించడం కూడా తొలత కొంత కష్టంగా మారింది.

ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న రెస్క్యూ బృందాలు , పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే అంబులెన్స్‌ల ద్వారా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రేన్ కింద ఇంకా ఎవరైనా చిక్కుకున్నారా అనే కోణంలో శిథిలాలను తొలగించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ప్రమాదంలో మరణించిన వారు ఇతర ప్రాంతాల నుంచి పనుల కోసం వచ్చిన వలస కార్మికులుగా తెలుస్తోంది. ఒక్కసారిగా జరిగిన ఈ అవాంఛనీయ ఘటనతో ఎన్‌సీసీ కన్‌స్ట్రక్షన్ ప్రాంగణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి, వాతావరణ పరిస్థితులతో పాటు క్రేన్ నిర్వహణలో ఏవైనా లోపాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# పెట్రోల్ బంకులను తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ



విజయనగరం జిల్లాలో డీజిల్ కొరతపై వస్తున్న వార్తల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ సోమవారం పలు పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా విజయనగరం పట్టణంలోని వై జంక్షన్ వద్ద గల శ్రీ హనుమాన్ ఫిల్లింగ్ స్టేషన్‌ను పరిశీలించి నిల్వలు, సరఫరా విధానంపై ఆరా తీశారు. అనంతరం డెంకాడ మండలం రామచంద్ర ఏజెన్సీస్ బంకును తనిఖీ చేసి డీజిల్ సరఫరా పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిత్య వినియోగదారులకు వారి అవసరాల మేరకు డీజిల్ సరఫరా చేయాలని బంకు నిర్వాహకులకు ఆదేశించారు. కొత్తగా వచ్చే వ్యక్తులు పెద్ద క్యాన్లు, ట్యాంక్‌లతో అధిక మొత్తంలో డీజిల్ ఇవ్వాలని కోరితే ఎట్టి పరిస్థితుల్లోనూ సరఫరా చేయవద్దని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి అపోహలు, భయాలకు లోనవకుండా సహజంగా వ్యవహరించాలని సూచించారు.

# అక్రమ దత్తత స్వీకారం నేరం:కలెక్టర్



చిన్న పిల్లల అక్రమ దత్తత స్వీకారం చట్టరీత్యా నేరమని చట్టప్రకారం లేకుండా అక్రమంగ దత్తత లు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మహిళా, శిశు, దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చట్టబద్ధమైన దత్తతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ... ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 27 నుండి మే 2 వరకు బాలల భద్రత ఒ రక్షణ మరియు మత్తు పదార్థాలకు "నోచెప్పండి" అనే అంశంపై వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. దత్తత తీసుకోవాలనుకునే వారు మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించి చట్టపరమైన విధానాలను అనుసరించాలని ఇందుకోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశామన్నారు.. మరింత సమాచారం కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం లేదా జిల్లా బాలల పరిరక్షణ విభాగం (బాలరక్ష భవన్ నల్లగొండ)ను సంప్రదించాలని కోరారు.

# కార్వాన్‌లో వైభవంగా 'హిందూ సమ్మేళనం'



హైదరాబాద్ : దేశవ్యాప్తంగా చేపట్టిన 'హిందూ సమ్మేళనాలు' నగరంలో ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. వాడవాడలా హిందూ చైతన్యాన్ని రగిలించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా, కార్వాన్ ప్రాంతంలో నిర్వహించిన హిందూ సమ్మేళనం ఆద్యంతం సందడిగా సాగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ రాష్ట్ర సంఘటన కార్యదర్శి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో హిందువులందరూ కులమతాలకు అతీతంగా ఏకం కావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.

సామాజిక చైతన్యం: ప్రతి హిందూ గడపకూ చైతన్యం చేరువ కావాలని, ధర్మ రక్షణే మనందరి బాధ్యతని పేర్కొన్నారు.

ఐకమత్యం: హిందూ సమాజం విడిపోవడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, ఐక్యత ద్వారానే సవాళ్లను ఎదుర్కోగలమని తెలిపారు.

సంస్కృతి రక్షణ: భావితరాలకు మన సనాతన ధర్మ గొప్పతనాన్ని, సంస్కృతీ సంప్రదాయాలను అందించాలని పిలుపునిచ్చారు.

సందడిగా సాగిన కార్యక్రమం స్థానిక హిందూ బంధువులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ సమ్మేళనానికి తరలివచ్చారు. కాషాయ జెండాల రెపరెపలు, దేశభక్తి నినాదాలతో కార్వాన్ వీధులు మారుమోగాయి. కార్యక్రమంలో భాగంగా స్థానిక సమస్యలు, ధర్మ ప్రచారం మరియు సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తీర్మానించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, సంఘ్ బాధ్యులు మరియు పెద్ద ఎత్తున యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళా బిల్లుపై విపక్షాల కుట్ర

## : విజయవాడలో బీజేపీ మహిళా మోర్చా భారీ కాగడాల ప్రదర్శన

విజయవాడ: మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు ఆటంకం కలిగిస్తున్న కాంగ్రెస్ మరియు ఇతర ప్రతిపక్షాల తీరును నిరసిస్తూ విజయవాడలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో భారీ కాగడాల ప్రదర్శన నిర్వహించారు. సోమవారం సాయంత్రం స్థానిక స్టేడియం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ నగరం అంతటా ప్రధాన రహదారుల గుండా సాగింది. "మహిళా బిల్లు వీగిపోవడానికి కాంగ్రెస్ కుట్రే కారణం" అంటూ మహిళా నేతలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వైఖరి వల్లే నేడు మహిళా బిల్లు అమలులో జాప్యం జరుగుతోందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది మహిళల దశాబ్దాల కల నెరవేర్చే సువర్ణ అవకాశం వచ్చినప్పటికీ, ప్రతిపక్షాలు కావాలనే వెనకడుగు వేసి అడ్డుకున్నాయని ఆరోపించారు. విపక్షాల ద్వంద్వ వైఖరిని ఎండగట్టేందుకు పార్టీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నామని, అందులో భాగంగానే ఈ కాగడాల ప్రదర్శన నిర్వహించినట్లు ఆమె స్పష్టం చేశారు.

బీజేపీ మహిళా మోర్చా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు పద్మజ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఆమె మాట్లాడుతూ.. చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం పెరగకూడదనే కుట్రతోనే కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు సృష్టిస్తోందని విమర్శించారు. నిరసన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసిన మహిళా మోర్చా నాయకులకు, కార్యకర్తలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని నేతలు ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.




# సింగపూర్లో ఉన్నా.. పాయకరావుపేటపై మంత్రి అనిత ఫోకస్



అనకాపల్లి జిల్లా,ఏప్రిల్ 25 నక్కపల్లి : సింగపూర్లో అధ్యయన పర్యటనలో ఉన్నప్పటికీ హోం మంత్రి అనిత పాయకరావుపేట నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు. వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్పై శనివారం ఆన్లైన్ వేదికగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఎంపీడీవోలు బాధ్యత తీసుకుని గ్రామాలు, పట్టణాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎక్కడైనా నీటి సమస్య తలెత్తిన వెంటనే ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో సమస్యలను ముందుగానే గుర్తించి వెంటనే పరిష్కరించాలని మంత్రి తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి అనిత పేర్కొన్నారు.

## కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్‌లో

# భార్గవి డబుల్ మెడల్



నెల్లిమర్ల: సమోవా వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో విజయనగరం జిల్లా కొండవెలగాడకు చెందిన బెల్లాన భార్గవి పతకాల పంట పండించారు. యూత్ విభాగంలో గోల్డ్ మెడల్, జూనియర్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారు. మొత్తం 180 కేజీల బరువు (స్నాచ్ 78, క్లీన్ అండ్ జర్క్ 102) ఎత్తి డబుల్ మెడల్స్ కైవసం చేసుకున్న భార్గవిని, ఆమె కోచ్ వల్లూరి శ్రీనివాసరావును గ్రామ పెద్దలతో పాటు జిల్లా, రాష్ట్ర వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు. బెల్లాన శ్రీనివాసరావు, గౌరి దంపతుల కుమార్తె అయిన భార్గవి సాధించిన ఈ విజయంతో జిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా కోచ్, నాయకులు చల్లా రాము భార్గవికి అభినందనలు తెలిపారు.




# నిర్మాతల కోసం భారీ త్యాగం

## పారితోషికం తగ్గించిన బాలయ్యపై ఇండస్ట్రీ ప్రశంసలు

సినిమా రంగం అంటే గ్లామర్, భారీ బడ్జెట్లు, కోట్లలో పారితోషికాలు గుర్తుకొస్తాయి. ఒక సినిమా హిట్ అయితే చాలు.. హీరోల రెమ్యునరేషన్లు ఒక్కసారిగా ఆకాశాన్ని తాకుతాయి. సినిమా ఫలితం ఎలా ఉన్నా ముందే కుదిరిన అగ్రిమెంట్ ప్రకారం పూర్తి మొత్తాన్ని తీసుకోవడం ఈ రోజుల్లో సాధారణం. అయితే ఈ ట్రెండ్‌కు పూర్తి విరుద్ధంగా నిలుస్తూ, నిర్మాతల శ్రేయస్సు గురించి ఆలోచించే హీరోగా మరోసారి నందమూరి బాలకృష్ణ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్న బాలయ్య 'అఖండ' నుంచి మొదలైన విజయపరంపరతో వరుస హిట్లను అందుకున్నారు. దీంతో ఆయన డిమాండ్, మార్కెట్ రెండూ భారీగా పెరిగాయి.



నిర్మాతలు ఆయన అడిగినంత పారితోషికం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న పరిస్థితి నెలకొంది. అయితే గతేడాది డిసెంబర్‌లో విడుదలైన 'అఖండ-2' విషయంలో మాత్రం లెక్కలు కొంత మారాయి. దాదాపు రూ.120-125 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించినప్పటికీ, భారీ ఖర్చుల కారణంగా నిర్మాతలకు ఆశించిన లాభాలు అందించలేకపోయింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని బాలయ్య తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. 'అఖండ-2' కోసం దాదాపు రూ.40 కోట్ల పారితోషికం తీసుకున్న ఆయన, ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న (ఎన్బీకే111) చిత్రానికి తన రెమ్యునరేషన్‌ను గణనీయంగా తగ్గించుకున్నట్లు సమాచారం.

దాదాపు రూ.10 కోట్ల వరకు తగ్గించుకుని రూ.30 కోట్లకే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. నిర్మాతపై భారం పడకూడదనే ఉద్దేశంతో తీసుకున్న ఈ నిర్ణయం అందరినీ ఆకట్టుకుంటోంది. సాధారణంగా హీరోలు సినిమా ఫలితంతో సంబంధం లేకుండా తమ పారితోషికాన్ని తీసుకుంటారు. కానీ బాలయ్య మాత్రం సినిమా ఫ్లాప్ అయితే నిర్మాత నష్టపోకూడదనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నారు. ఇదే కారణంగా ఆయనపై ట్రేడ్ వర్గాలు, సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ వార్త బయటకు రాగానే అభిమానులు 'మా బాలయ్య బంగారం' అంటూ సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే, గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో బాలయ్య పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్నారని సమాచారం. ఇప్పటికే 'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ ఇచ్చిన ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో అంచనాలు భారీగా పెరిగాయి.

# సైలెంట్‌గా పెళ్లి పీటలెక్కిన మెహ్రీన్ పిర్జాదా



టాలీవుడ్ ప్రముఖ హీరోయిన్ మెహ్రీన్ పిర్జాదా జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. గత కొంతకాలంగా తన వ్యక్తిగత జీవితాన్ని గోప్యంగా ఉంచిన ఈ అందాల నటి, ఏప్రిల్ 26న అర్ష్ ఔలఖ్‌ను వివాహం చేసుకున్నట్లు స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ వార్తతో పాటు ఆమె షేర్ చేసిన పెళ్లి ఫోటోలు ఒక్కసారిగా నెట్టింట వైరల్‌గా మారాయి. పెళ్లి ఫోటోలలో మెహ్రీన్ లేత గులాబీ రంగు వెడ్డింగ్ లెహంగాలో సంప్రదాయ ఆభరణాలు ధరించి ఎంతో అందంగా కనిపించారు. అదే రంగులో షేర్వాణీ ధరించిన వరుడు అర్ష్ ఔలఖ్‌తో కలిసి ఆమె ఎంతో ఆనందంగా, సంతోషంగా కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది. చిరునవ్వులు చిందిస్తున్న ఈ జంట ఫోటోలు సోషల్ మీడియాలో భారీగా షేర్ అవుతున్నాయి.

తెలుగు సినీ పరిశ్రమలో 'ఎఫ్2', 'రాజా ది గ్రేట్' వంటి హిట్ సినిమాల ద్వారా మెహ్రీన్ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తన అందం, నటనతో ప్రేక్షకులను అలరించిన ఆమె తమిళం, హిందీ చిత్రాల్లో కూడా నటించి పాన్ ఇండియా స్థాయిలో అభిమానులను సంపాదించుకున్నారు. ఈ ప్రయాణంలో ఆమెకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ కూడా ఏర్పడింది. కెరీర్ పరంగా బిజీగా ఉన్న సమయంలోనే మెహ్రీన్ తన జీవిత భాగస్వామిగా అర్ష్ ఔలఖ్‌ను ఎంచుకోవడం విశేషంగా మారింది. తన సోషల్ మీడియా పోస్టులో ఏప్రిల్ 26 తేదీని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ఈ సంతోషకరమైన వార్తను అభిమానులతో పంచుకున్నారు.

మెహ్రీన్ గతంలో నిశ్చితార్థం రద్దు చేసుకుని మానసికంగా కుంగిపోయిన విషయం తెలిసిందే. అలాంటి పరిస్థితుల నుంచి బయటపడి ఇప్పుడు కొత్త జీవితాన్ని ప్రారంభించడం ఆమె అభిమానుల్లో ఆనందాన్ని కలిగిస్తోంది. సినీ ప్రముఖులు, అభిమానులు పెద్ద ఎత్తున ఈ జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మొత్తానికి, మెహ్రీన్ పిర్జాదా పెళ్లి వార్త టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. కొత్త జీవితాన్ని ప్రారంభించిన ఈ జంట సంతోషంగా, ఆనందంగా జీవించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# మే 1 నుంచి థియేటర్ల బంద్?




తెలంగాణ సినిమా థియేటర్ల వ్యవస్థలో పెను మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యంగా సింగిల్ స్క్రీన్ థియేటర్ల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో, ఎగ్జిబిటర్లు సంచలన నిర్ణయానికి సిద్ధమయ్యారనీ తెలుస్తోంది. రెంటల్ విధానం వల్ల తాము భారీగా నష్టపోతున్నామని, దాని స్థానంలో పర్సంటేజీ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మే 1 నుంచి థియేటర్ల బంద్‌కు పిలుపునిచ్చారు. గత కొంతకాలంగా మల్టీప్లెక్స్‌ల తాకిడి, ఓటీటీల ప్రభావంతో సింగిల్ స్క్రీన్ థియేటర్లు వెలవెలబోతున్నాయి. ఈ క్రమంలో థియేటర్ల నిర్వహణ భారంగా మారిందని ఎగ్జిబిటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ అనే కాదు తెలుగు రాష్ట్రాల్లోని మెజారిటీ సింగిల్ స్క్రీన్లు రెంటల్' లేదా 'ఫిక్స్‌డ్ అమౌంట్' ప్రాతిపదికన నడుస్తున్నాయి. అంటే సినిమా రిజల్ట్‌తో సంబంధం లేకుండా థియేటర్ యజమాని డిస్ట్రిబ్యూటర్లకు ఒక నిర్ణీత మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ సినిమా ఫ్లాప్ అయితే, థియేటర్ యజమాని చెప్పిన అమౌంట్ కట్టేసినా కలెక్షన్స్ లేక సొంత జేబు నుంచి డబ్బులు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

అయితే మల్టీప్లెక్స్‌లలో 'పర్సంటేజీ' (షేర్) విధానం అమలవుతోంది. అంటే వచ్చిన వసూళ్లలో థియేటర్ యాజమాన్యం, డిస్ట్రిబ్యూటర్ ఒక ఒప్పందం ప్రకారం వాటాలను పంచుకుంటారు. ఇదే విధానాన్ని సింగిల్ స్క్రీన్లలోనూ అమలు చేయాలని ఎగ్జిబిటర్లు పట్టుబడుతున్నారు. పర్సంటేజీ విధానంతో పాటు సినిమా థియేటర్లలో విడుదలైన తర్వాత కనీసం 8 వారాల వరకు ఓటీటీలో స్ట్రీమింగ్ చేయకూడదు అనేలా ఓటీటీ విండో విధిస్తే అప్పుడే ప్రేక్షకులు థియేటర్లకు వస్తారని వారు భావిస్తున్నారు. అలానే టికెట్ ధరల నియంత్రణ, విద్యుత్ ఛార్జీలపై సబ్సిడీ సహా పన్నుల విషయంలో ప్రభుత్వం వెసులుబాటు కల్పించాలని కోరుతున్నారు. ఈ నెల (ఏప్రిల్) 30 లోగా దీనిపై స్పష్టమైన నిర్ణయం రాకపోతే, మే 1 నుంచి తెలంగాణలోని సుమారు 450కి పైగా ఉన్న సింగిల్ స్క్రీన్ థియేటర్లను మూసివేస్తామని ఎగ్జిబిటర్ల అసోసియేషన్ హెచ్చరించింది. వేసవి సెలవుల సమయంలో పలు సినిమాలు విడుదలకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ 'బంద్' నిర్ణయం చిత్ర పరిశ్రమకు పెద్ద షాక్ అనే చెప్పాలి.

# విశాల్‌కి జోడీగా



తమిళ అగ్రహీరో విశాల్ స్వీయ దర్శకత్వంలో హీరోగా నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మకుటం'. సూపర్‌గుడ్ ఫిల్మ్స్ పతాకంపై 99వ సినిమాగా ఆర్బీ చౌదరి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నది. అంజలి ఇందులో విశాల్‌కి జోడీగా నటిస్తున్నది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. అంజలి, విశాల్ కలిసి ఓ కాన్సెప్ట్ వీడియోని విడుదల చేశారు. అంజలికి కథ చెప్పేందుకు ఒక దర్శకుడిగా విశాల్ వెళ్లడంతో ఈ వీడియో మొదలైంది.

వీడియోలో ఇద్దరి సంభాషణ సెటైర్లతో ఫన్‌గా సాగింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్నదని మేకర్స్ తెలిపారు. విశాల్ హీరోగా నటిస్తూ కథ, కథనం, దర్శకత్వం బాధ్యతల్ని కూడా నిర్వర్తిస్తున్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు తెలియాల్సివుంది.